తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం 10 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :



## సజావుగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ..

❑ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష..

❑ పాలకుర్తి ఎంపీడీఓ కార్యాలయంలో.. ఎంపీటీసీ..జడ్పీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్

**గోదావరిఖని, జనంసాక్షి :**
సజావుగా నామినేషన్ల ప్రక్రియ జరిగే విధంగా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పాలకుర్తి జడ్పిటిసి, పాలకుర్తి తక్కలపల్లి బసంత్‌నగర్ ఎంపిటిసి స్థానాలకు పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్, ప్రీ-సర్టిఫికేషన్ డెస్క్, నామినేషన్ ఫారం మంజూరు డెస్క్, కంప్యూటర్ డెస్క్ పరిశీలించిన కలెక్టర్ అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా కృషి చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయ 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ర్యాలీలు అనుమతించరాదని, రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ స్వీకరణ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జగన్మోహన్‌రెడ్డి (జడ్పీటీసీ ఆర్ఓ),తహసిల్దార్ సునీత,ఎంపీడీఓ రామ్మోహన్, ఎంపీవో సుదర్శన్, మండల ప్రత్యేక అధికారి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ అడ్డుకున్నది బిజెపి బిఆర్ఎస్ పార్టీలే - షబ్బీర్ అలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (జనం సాక్షి)**
గవర్నర్ వద్ద మరియు పార్లమెంట్ లో అడ్డుకున్నది బిజెపి అయితే కోర్టులో కేసు వేసి అడ్డుకున్నది బిఆర్ఎస్ అని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హైకోర్టు తీర్పు తర్వాత, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున మేం బలమైన వాదనలు వినిపించాం, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇలా మధ్యంతర స్టే విధిస్తుందని అనుకోలేదు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల కాపీ అందిన తర్వాత ఏం చేయాలనేది నిర్ణయిస్తామని షబ్బీర్ అలీ అన్నారు.మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, నేతృత్వంలో సామాజిక న్యాయంతో ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేశారు.బీసీ 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుంది.దేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల సర్వేలు నిర్వహించింది, కృత నిశ్చయంతో వన్ మెన్ కమిషన్ వేసింది కేబినెట్ ఆమోదం కూడా తెలిపింది,శాసన సభలో చట్టం చేసి గవర్నర్ కు పంపించాం 2018 పంచాయతీ రాజ్ చట్ట సవరణ చేశాం



తమిళనాడు రాష్ట్రంలో రిజర్వేషన్లు అమలు చేస్తున్న విధంగా ఇక్కడ కూడా చేస్తాంస్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్లే కేంద్రం నుంచి నిధులు రావడం లేదు గ్రామాలు అభివృద్ధి చేయలేకపోతున్నాం కాంగ్రెస్ హయాంలో సామాజిక న్యాయం జరుగుతుంది,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టు ఉంది.. జీవో 9 ముందుకు వెళుతుంటే కోర్టులో అడ్డుకుంటున్నారు.కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం తరపున కోర్టులో బలంగా వాదనలు వినిపిస్తుంటే, బీఆర్ ఎస్, బీజేపీలు ఎందుకు ఇంప్లీడ్ కాలేదో ప్రజలకు జవాబు చెప్పాలనిఅన్నారు వీరి నాటకాన్ని ప్రజల ముందు ఉంచుతాం బిజెపి బిఆర్ఎస్ రెండు ఒకటే అని ప్రజలకు చెప్తాం42 శాతంతోనే స్థానిక ఎన్నికలకు వెళ్తాం కోర్టులో ఇంకా గట్టిగా వాదన వినిపించి 42 శాతానికి అనుకూలంగా తీర్పు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తాం 42 శాతం రిజర్వేషన్ కి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు.

### కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిన
## ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు

❑ మాజీ మంత్రికొప్పుల ఈశ్వర్

❑ స్థానిక ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలి

❑పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి




**పెద్దపల్లి,అక్టోబర్ 09(జనంసాక్షి) :**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్న ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ ప్రజలను మోసం చేసి వంచించి ప్రభుత్వాన్ని నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థతను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలపెంచిన పింఛను 4000/- 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు 2500,చదువుకునే ఆడపిల్లలకు స్కూటీ లు,కళ్యాణ్ లక్ష్మీ 100000, తులం బంగారం,నిరుద్యోగ భృతిం ,2 లక్షల ఉద్యోగాలు ,రైతు బంధు, రామ్ రామ్ రైతు బీమా, దళిత బంధు గోవింద,స్కాలర్ షిప్, రీ ఎంబర్స్మెంట్ ఇలా చెప్పుకుంటూ పోతే...చరిత్ర ఓడవనట్టు... రాజకీయ పబ్బం గడుపుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం కి పుట్ట గతులు ఉండవ్ అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.బాకీ కార్డును పెద్దపల్లిలో విడుదల చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లో...ప్రతి ఒక్కరు కష్టపడి మన బి ఆర్ఎస్ పార్టీ సూచించిన అభ్యర్థులుకి విజయం అందించే విధంగా పనిచేయాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ జెడ్పిటిసి లు గంట రాములు ,వంగల తిరుపతి రెడ్డి , బి ఆర్ ఎస్ విజిల్లా అధ్యక్షులు కోయడ సతీష్ గౌడ్ తానిపర్తి మోహన్ రావుబి స్రవంతి పాల రామారావు మండల పార్టీ అధ్యక్షులు, పెద్దపల్లి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మోబిన్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ , మున్సిపల్ కౌన్సిలర్స్ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, యువజన విభాగం నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ



## గ్రూప్ 2 లో సెలెక్ట్ అయిన బడే సునీల్‌కి సన్మానం



**మల్లాపూర్, అక్టోబర్ 09( జనంసాక్షి)** మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలో ఇటీవల వెలువడిన గ్రూప్ టు ఫలితాల్లో బడే సునిల్ సాతారాం నివాసి గ్రూప్ - 2 పరీక్షలో ఉద్యోగం సాధించారు. బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గా నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ కూడలి వద్ద బడే సునీల్ ను మాల మహర్ సేన కమిటీ వారు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఆదర్శంగా, సహాయంగా నిలుస్తూ మంచి పేరు సంపాదించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లోమండల అధ్యక్షులు పులేరి రాము, ప్రధాన కార్యదర్శి గమిని గంగాధర్, ఉపాధ్యక్షులు ఉడుగుల గంగాధర్, ఈర రాజేందర్, భూపెల్లి దేవయ్య,జంగ ముత్యం, దేవాల గోపి, బడే బాలు, బొడ్డు రాజేష్,గున్నాల శ్రీనివాస్, అచ్చ చిన్న రాజం,బడే భూమయ్య, రాసమల్ల రవి, ఎడ్ల నర్సయ్య, బడే రాజశేఖర్, చిన్నారెడ్డి,జంబుక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ అండర్ 19 కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గుర్రపు మేఘన



**సదాశివ నగర్ అక్టోబర్ 9 (జనం సాక్షి)**సదాశివ నగర్ మండలంలోని మర్కల్ గ్రామం ప్రస్తుత విద్య తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల దోమకొండలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతుంది .ఈమె చదువుతో పాటు ఆటల్లో రాణిచ్చే విధంగా తండ్రి గుర్రపు మహేష్ ప్రోత్సహంతో నిత్యం సాధన చేస్తూ ఆట లో రాణిస్తుంది. ఇంతకుముందు కబడ్డీ ఖో ఖో సాఫ్ట్ బాల్ పోటీల్లో ఉమ్మడి నిజాంబాద్ జిల్లా జట్టు తరఫున ఆడి గత సంవత్సరం ఇంజాపూర్ రంగారెడ్డి జిల్లా అండర్ 19 బాలికల జట్టుకున్న పాల్గొని గత సంవత్సరం జిల్లాకు థర్డ్ ప్లేస్ సాధించి పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం ఈనెల 10 నుండి 12 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా మహబూబాబాద్ కొమ్ములవంచ గ్రామంలో జరిగే పోటీల్లో పాల్గొంటుంది. రాష్ట్రస్థాయి ఎందుకైనా అందుకు దోమకొండ గురుకుల బాలికల కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ బృందం రాష్ట్ర లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

## ప్రపంచ తపాలా దినోత్సవం వేడుకలు ముత్యంపేట్



**మల్లాపూర్ అక్టోబర్09(జనం సాక్షి)** మండలంలోని ముత్యంపేట గ్రామంలో బుధ గురు వారము ముత్యంపేట్ సబ్ పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో ప్రపంచ తపాల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అలాగే తబలా ఆఫీస్ సేవలను మరియు వాటి విధానాలను, గ్రామ పంచాయతీ కార్యాలయంలో మరియు స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ మేనేజర్ యెన్నం శ్రీనివాస్ మరియు పోస్టల్ సిబ్బంది చంద్ర మౌళి భూమయ్య ప్రశాంతి పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో పోషణ మాసం కార్యక్రమం



**రుద్రంగి అక్టోబర్ 9 (జనం సాక్షి)**మండల కేంద్రంలోని రుద్రంగి ఐదవ సెంటర్లో మండల స్థాయి పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు వేములవాడ సిడిపిఓ సౌందర్య రాణి హాజరై మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రం ద్వారా సప్లై అవుతున్నటువంటి బాలమృతము కోడిగుడ్లు మరియు ఒక్కపూట సంపూర్ణ భోజనం కచ్చితంగా గర్భవతులు బాలింతలు పిల్లలు ఉపయోగించుకోవాలని కోరారు.పిల్లల్లో లోప పోషణ లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. మనిషి యొక్క మెదడు అభివృద్ధిలో ఐదు సంవత్సరాల లోపు వేగంగా అభివృద్ధి చెందుతాయి కాబట్టి 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరూ సంపూర్ణమైన పోషకాహారం అందించాలని తెలియజే శారు .మనిషి యొక్క మెదడు పుట్టినప్పటినుంచి రెండు సంవత్సరాల లోపు 85 శాతం అభివృద్ధి చెందుతుంది కాబట్టి పోషకాహారం గ్యాప్ రాకుండా చూసుకోవాలని తెలియజేశారు .అదేవిధంగా పోషణ మాసం లో భాగంగా ఈరోజు షెడ్యూల్లో నూనెలు మరియు చక్కెరలు తక్కువ మోతాదులో తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోగుల ఇందు, తిరుక్కోవేల విధాత్రి ,బొచ్చు విద్మహి,రాగుల హన్విక లకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. లింగంపల్లి అద్వైత ,అంబటి భార్గవిరాం శ్రీనిధి గండి లకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల సూపర్వైజర్ మమత మరియు మండలంలోని అందరు అంగన్వాడీ టీచర్స్ మరియు తల్లులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలి




### -సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్రి ప్రసాద్ డిమాండ్

**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 09 (జనం సాక్షి) :**జిల్లా కేంద్రంలోని పులాంగ చౌరస్తా వద్ద డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై న్యాయవాది కిషోర్ తన బూటు కాలును విసరటం జరిగిందని, దీన్ని ఖండిస్తూ అతనిపై కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అనుసరించి దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టులో ప్రజలందరికీ మేలు చేకూర్చే న్యాయస్థానం అత్యున్నత న్యాయమూర్తి అయిన జస్టిస్ గబాయ్ పైన దాడి చేయటం భారత న్యాయ వ్యవస్థ పైన, భారత రాజ్యాంగం పైన దాడి చేయడంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. భారత రాజ్యాంగానికి అనుగుణంగా రూపొందించిన న్యాయ సూత్రాలను అమలు జరిపే చేయటమంటే భారత రాజ్యాంగాన్ని, లౌకిక భావాలను దేశ సార్వభౌమత్వాన్ని కించపరచడమే అవుతుందని ఆయన విమర్శించారు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా ఇదే పద్ధతుల్లో దాడులు చేస్తామని హెచ్చరించటం అంటే ఈ దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కాకుండా సిద్ధాంతానికి అనుగుణంగా మతోన్మాద భావజాలం తోటి భారతర రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలో భాగంగానే ఈ దాడి జరిగినట్లు ఆయన అన్నారు. దాడి చేసిన వారి పైన కఠిన చర్యలు తీసుకొని శిక్షించినప్పుడే భారత రాజ్యాంగం పైన సరైన నమ్మకం ప్రజలకు కలుగుతుందని ఆయన అన్నారు. ఇంతటి దుశ్చర్యకు పాల్పడినప్పటికీ న్యాయశాఖ మంత్రి కానీ, ప్రధానమంత్రి కానీ ఈ ఘటనపై మాట్లాడకపోవడం వారి ఆలోచన విధానాన్ని తెలియజేస్తుందని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యం పైన నమ్మకం ఉంటే వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని లేనియెడల ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట రాములు, పి.వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు వై. గంగాధర్, నన్నే సాబ్, సుజాత, నాయకులు సాయిలు, మోహన్, సిర్పలింగం, సత్యనారాయణ, లక్ష్మి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తడ" కవితా పుస్తక ఆవిష్కరణ



**శంకరపట్నం అక్టోబర్9 (జనంసాక్షి):**కరీంనగర్ జిల్లా శంకరపట్నం మోడల్ స్కూల్ లో పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ హాజరైన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇదే పాటశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న డా.మహేందర్ రచించిన "తడ జీవకైత్వం" కవితా సంపుటిని గురువారం ఆవిష్కరించి, పుస్తకంలోని తొలి ప్రతిని పాఠశాల ప్రిన్సిపాల్ కే. ప్రభాకర్ కి అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ..'తడ' కవితా సంపుటిలో జీవితానుభవాల సారాంశం, తెలంగాణ భాషా విలువలు, సామాజిక చైతన్యం ప్రతిబింబిస్తాయని, రచయిత హృదయ స్పందనతో పుట్టిన ఈ కవితలు సాహిత్య రంగంలో ప్రత్యేక స్థానాన్ని పొందుతుందని పేర్కొన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ కే. ప్రభాకర్ మాట్లాడుతూ ఒక కవి రచయితగా గుర్తింపుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రాజు, సతీష్, శివశంకర్, నాగమణి, ఫర్వీన, ఆర్.రజిత, ఎస్.రజిత, సంధ్య, స్వప్న, రమణారెడ్డి, జ్యోతి, అనిత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

## ఉచిత ఓల్వోడంప్‌ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

### ఆర్జీ-2 జీఎం బి. వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలని అక్టోబర్ 09 (జనంసాక్షి) :** ఉచిత ఓల్వోడంప్‌ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి ఆర్జీ-2 జీఎం బి. వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 ఏరియాలోని మాజీ ఉద్యోగుల, పరిసర, ప్రభావిత ప్రాంత గ్రామాల నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 10వతరగతి పాసై, హేవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి మూడేళ్ల అనుభవం ఉన్న పరిసరాల ప్రాంతాల నిరుద్యోగ యువతకు వోల్వో డంప్‌ట్రక్ ఆపరేటర్ శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణకు టీటీసీ, ఆర్జీ-1 ఏరియా 12 రోజులపాటు థియరీ, ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు నేటి నుండి 31వ తేదీ లోపు వరకు ఆర్జీ-2 ఏరియా ఎంవీటీసీ కార్యాలయంలో స్వయంగా హాజరై దరఖాస్తులు అందజేయాలన్నారు. ఈ శిక్షణ నవంబర్ 2025 రెండు, మూడవ వారంలో శిక్షణనివ్వనున్నట్లు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (జనం సాక్షి)**జిల్లాలోని రాజంపేట మండలం గుండారం మాజీ ఎంపిటిసి హాజీ నాయక్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జాజాల సురేందర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శంకర్, సీనియర్ నాయకులు లింగాల కృష్ణమూర్తి,, ఎంపీటీసీ సాగర్, నాయకులు పాల్గొన్నారు.

### మిషన్ భగీరథ నీళ్లు లీకేజీ.. పట్టించుకోని అధికారులు

**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 09 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు లీకేజీ అవుతున్నాయి. కాటేపల్లి గ్రామం మీదుగా కాటేపల్లి తాండ గ్రామానికి వెళ్లే మిషన్ భగీరథ పైప్ లైన్ నుంచి సుమారు రెండు నెలలుగా నీళ్లు లీకేజీ అవుతూ రోడ్డుపై ప్రవహిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల సంబంధిత సిబ్బంది పట్టిం చుకోకపోవడంతో మిషన్ భగీరథ నీళ్లు వృధాగా పోతున్నాయి. వెంటనే అధికారులు స్పందించి నీటి లీకేజీని అరికట్టాలని కోరారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో లోయపల్లి నర్సింగరావుకు సన్మానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (జనం సాక్షి)**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో లోయపల్లి నర్సింగరావు కు గురువారం సన్మానం చేశారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జులై 27న కామారెడ్డి కళాభారతిలో నిర్వహించిన బహుజన ఆలయ్ బలయ్ ప్రోగ్రాం కు విశిష్ట అతిథిగా రావాల్సిన ఉమ్మడి మాచారెడ్డి మండల ముద్దుబిడ్డ లోయపల్లి నర్సింగరావు కొన్ని అత్యవసర కారణాల వల్ల రాలేకపోవడం వల్ల గురువారం ఆయన స్వగ్రామం ఎల్లంపేటకు వెళ్లి మెమెంటో ఇచ్చి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు,, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మడి స్వామి, మాచారెడ్డి మండల అధ్యక్షులు మారుపాక లక్ష్మిరాజం,, జిల్లా గౌరవ అధ్యక్షులుబైండ్లదయానంద్ మొదలగువారు పాల్గొన్నారు.



# జిన్నింగ్ మిల్లు వ్యాపారి శ్రీనివాసరెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

- కొడుకు పెళ్లి కోసం తాటి ఈత చెట్ల ధ్వంసం
- చిన్నకల్వల గీతా కార్మికుల ఆరోపణ





**సుల్తానాబాద్,అక్టోబర్ 09(జనంసాక్షి) :**
అనాదిగా గీత వృత్తి చేసుకుంటూ జీవనాధారం పొందుతున్న గీతా కార్మికుల జీవనోపాధి, అయినటువంటి సుమారు 50 తాటి చెట్లను శ్రీ వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లు వ్యాపారి శ్రీనివాసరెడ్డి దౌర్జన్యంగా ధ్వంసం చేశారని అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గీత కార్మికులు డిమాండ్ చేశారు. చిన్న కల్వల గ్రామానికి చెందిన గీత కార్మికులు అనాదిగా గీత వృత్తిని నమ్ముకుని తాటి ఈత చెట్లు గీస్తూ జీవనాధారం పొందుతూ బతుకున్నారు.ఈ క్రమంలో గ్రామంలోని అనేక మంది పట్టేదారులు వారి సొంత భూములలోని చెట్లను తీసివేస్తుండగా గీతా కార్మికులు గత మూడు సంవత్సరాల క్రితం ఎన్ఆర్ఈజీఎస్ కార్యక్రమం కింద గ్రామంలోని ఎస్సారెస్పీ కెనాల్ గట్టుపై హరితహారం కార్యక్రమం ద్వారా తాటి ఈత చెట్లను నాటడం జరిగింది.ఈ ప్రాంతానికి చెందినటువంటి శ్రీ వెంకటేశ్వర జిన్నింగ్ మిల్ ఓనర్ శ్రీనివాసరెడ్డి తన కొడుకు పెళ్లికి పార్కింగ్ స్థలానికి ,ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న దాదాపుగా 50 పైచిలుకు తాటి ఈత చెట్లను యంత్రాల సహాయంతో ధ్వంసం చేసి తొలగించడం జరిగింది. విషయం తెలుసుకున్న గీతా కార్మికులు జరిగిన అన్యాయం పై ప్రశ్నించగా తమకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ, మీకు చేతనైన పని చేసుకోమని గీతా కార్మికులను దుర్భాషలాడి భయభ్రాంతులకు గురి చేశారని వారు తెలిపారు.వెంటనే గీత కార్మికులు స్థానిక ఎక్సైజ్ సుల్తానాబాద్ ని కలిసి కేసు నమోదు చేయాలని కోరారు.అయినప్పటికీ శ్రీనివాసరెడ్డి తీరు మార్చుకోక పోగా మీకు వీలైన చోట కేసు చేసుకోమని చెప్పి దురుసుగా ప్రవర్థించడం జరిగింది. విషయం తెలుసుకున్న సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం సభ్యులు గురువారం సంఘటన స్థలాన్ని పరిశీలించగా ఆ ప్రాంతంలో తీసేసిన తాడి,ఈత చెట్లతో ఆ ప్రాంతమంతా ఎడారి దిబ్బను తలపిస్తున్నట్లుగా వుందని ,మోకుదెబ్బనాయకులు పేర్కొన్నారు.సంఘటన స్థలాన్ని మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం నాయకులు వెంటనే స్థానిక ఎక్సైజ్ సిఐ గురునాథ్ రాథోడ్ కుఫిర్యాదు చేయడం జరిగింది. స్థానిక ఎంపీడీవో ఆఫీస్ లో కూడా ఎన్ఆర్ఈజీఎస్ చెట్లను తొలగించడం పై ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం వెంటనే కలగజేసుకొని నిందితున్ని కఠినంగా శిక్షించి గీతా కార్మికులకు నష్టపరిహారం చెల్లించే విధంగా చేయాలని ,అదే విధంగా బాధితుడికి తగిన శిక్ష పడేవిధంగా చర్య తీసుకోవాలని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ ఏరుకొండ రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గుర్రం సంపత్ గౌడ్, సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్, రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి ఇల్లందుల అంజిబాబు గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు జక్కే విష్ణువర్ధన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు మహేష్ గౌడ్, జిల్లా యూత్ కార్యదర్శి అఖిలేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి గుర్రం మల్లేష్ గౌడ్, కాల్వ శ్రీరాంపూర్ మండల నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు గౌడ్, స్థానిక గౌడ సంఘం నాయకులు బండి సర్వయ్య గౌడ్, బండి మల్లికార్జున్ గౌడ్,సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు, స్థానిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



## సింగరేణిలో రైల్వే అధికారుల పర్యటన..

○ స్వాగతం పలికిన జీఎం లలిత్‌కుమార్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సెంట్రల్ కోల్ మినిస్ట్రీకి సంబధించిన రైల్వే ఉన్నతాధికారులు పాండే సౌత్ సెంట్రల్ రైల్వే పిసిసిఎం, సిపాలికుమారి సీనియర్ డిసియం, సౌత్ సెంట్రల్ రైల్వే, అక్షయ్ పాటి ఏవో రామగుండం, దేవేందర్ సి.ఐ.రామగుండం,మునిరం మీనా యస్‌యంఆర్ రైల్వే ఉన్నతాధికారులు జిడీకే సియస్‌పిని సందర్శించారు.వీరికి ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్ స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానం చేసారు.ఈ సందర్భంగా జిడీకే సియస్‌పిలో బొగ్గు ఉత్పత్తి,ఉత్పాదకత మరియు బొగ్గు రవాణా వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు.కంట్రోల్ రూములో వ్యాగన్ లోడింగ్ సిస్టం, వ్యాగన్ వేబ్రిడ్జి, ఇక్కడి పనిప్రదేశాలను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు మెయిన్టేనన్స్ పనులు చేసుకుంటూ బ్రేక్‌డౌన్‌లు జరగకుండా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరానికి (2025-26) నిర్దేశించిన లక్ష్య సాధనకు సంబధించిన బొగ్గు రవాణా చేయాలని తెలియచేసారు.అదే విధంగా జీ.డి.కే 5 ఉపరితల గనికి సంబందించిన వ్యూ పాయింట్ వద్ద మ్యాప్ లను పరిశీలించారు.డంప్ యార్డు, క్వారిలను పరిశీలించారు బొగ్గు తీసేక్రమంలో రక్షణపట్ల తీసుకోవాల్సిన చర్యల గురించి యంత్రాల పనితీరు గురించి అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రాంమోహన్, ఓసి.5 ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, డిజియం (ఫారెస్ట్) కర్ణ,మేనేజర్ అనిల్‌గబాలే, సర్వే అధికారి చంద్రమౌళి, సెక్యూరిటి అధికారి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘ ప్రతినిధులతో సమావేశం..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం ఏరియా-1 జీఎం కార్యలయ సమావేశ మందిరంలో గుర్తింపు సంఘం ప్రతినిధులతో వివిధ విభాగాల అధికారులతో యస్‌ఓటు జిఎం చంద్రశేఖర్ అధ్యక్షతన ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యస్‌ఓటు జిఎం మాట్లాడుతూ గత నెలలో జరిగిన నిర్మాణాత్మక సామావేశంలో తీసుకున్న నిర్ణయాలు కొన్ని పరిష్కారమయ్యాయన్నారు.మరికొన్ని పరిష్కారం కావాల్సి ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎఐటియుసి,బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,ఎజియం ఐఇడి ఆంజనేయులు, ఏజెంట్ యల్.రమేష్, అధికారులు బీమా, జితేందర్ సింగ్, వరప్రసాద్, ఎఐటియుసి నాయకులు రంగు శ్రీను,మాదన మహేష్, వెంకటరెడ్డి, సిద్దమల్ల రాజు, విజయలక్ష్మి,మల్లిఖార్జున్, ఇతర అధికారులు డివైపియం వేణు, సీనియర్ పివోలు శ్రావణ్‌కుమార్, హన్మంతరావు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి..

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష..
- ఉపాధి అవకాశాలు లభించేలా ఏటీసీ కేంద్రాల ద్వారా నైపుణ్య శిక్షణ..
- 15 రోజులలో క్రిటికల్ కేర్ భవనం పనులు పూర్తిచేసి అప్పగించాలి..
- రామగుండంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్..



గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం ప్రాంతంలో విద్య వైద్య శాఖల పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు.రామగుండం ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏటీసీ కేంద్రం, ఎన్‌టిపిసిలోని సాయి విద్యాలయం,పీకే రామయ్యకాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,గాంధీపార్క్‌లోని మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ మీడియం పాఠశాల,మండల పరిషత్ ప్రాథమిక బాలికల పాఠశాల,క్రిటికల్ కేర్ ఆస్పత్రి భవన నిర్మాణ పనులు, సదరన్ క్యాంప్ నిర్వహణ పనులను కలెక్టర్ పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రామగుండం ఐటిఐ లోని ఏటిసి కేంద్రంలో కోర్సులకు తగిన విధంగా యంత్రాల బిగింపు ప్రక్రియ 100%పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఏటిసి రామగుండంలో 100% ప్రవేశాలు పూర్తి కావడంపట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, విద్యార్థుల నైపుణ్య సామర్థ్యాలను పెంపొందించి మంచి ఉపాధి లభించేలా శిక్షణ అందించాలని కలెక్టర్ సూచించారు.ఎన్టిపిసి పీకే రామయ్యకాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనంలో పెండింగ్ ఉన్న కలరింగ్, ఫ్లోరింగ్ వంటి పనులు వెంటనే చేపట్టాలని అన్నారు.గాంధీ పార్క్ ఏరియాలోని ఉర్దూ మీడియం పాఠశాల,బాలికల పాఠశాలకు మంజూరు చేసిన నిధులను వినియోగించుకొని చేపట్టిన భవన నిర్మాణ పనులు 2 నెలలలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు.ఉర్దూ మీడియం పాఠశాల వద్ద ఉన్న పాత భవనాన్ని పూర్తిస్థాయిలో తొలగించాలని అన్నారు.15 రోజుల వ్యవధిలో 50 పడకల క్రిటికల్ కేర్ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి అప్పగించాలని కలెక్టర్ సూచించారు.సదరన్ క్యాంప్ నిర్వహణ పనులు వారం రోజులలో పూర్తిచేసి దివ్యాంగులకు సదరన్ క్యాంపు ల నిర్వహణ ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏటిసి వైస్ ప్రిన్సిపాల్ విద్యాసాగర్‌రెడ్డి,సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, ఆర్ఎంఓ డాక్టర్ రాజు, ఏఈ విక్రం, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి..

○ప్రజాపాలనలో అభివృద్ధి ప్రతిగడపకు చేరుకోవాలి..

○ ఎమ్మెల్లే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ స్థానిక క్యాంప్ కార్యాలయంలో అంతర్గాం..పాలకుర్తి మండలాల ముఖ్య నాయకులు, గ్రామ అధ్యక్షులతో సమావేశాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతిఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు.గ్రామస్థాయి నుండి ప్రతిఇంటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలు, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాలని, గెలుపు కోసం ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే, ప్రజలతో ఎప్పటికప్పుడు సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలు విని వెంటనే పరిష్కారం చూపే విధంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు సమష్టిగా పనిచేయాలని ఆయన నేతలను, కార్యకర్తలను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూరగాయ పంటలతో అధిక లాభాలు

## బి రాము ఉద్యాన విస్తరణ అధికారి



**పెద్దపల్లి,అక్టోబర్ 09(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం లోని అందుగులపల్లి, దేవునిపల్లి, అప్పన్నపేట, బంధంపల్లి లో పలు కూరగాయలు సాగుచేస్తున్న తోటలను గురువారం మండల ఉద్యాన విస్తరణ అధికారి బి.రాము పరిశీలించారు. ముఖ్యంగా రైతులు పంట మార్పిడి చేపట్టాలని వరి, పత్తి, మొక్క జొన్న పంటలకి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లు, ఆయిల్ పామ్ తోటల సాగు చేపట్టాలని ఉద్యాన విస్తరణ అధికారి బి. రాము అన్నారు.ఈ మేరకు పంట మార్పిడి విధానం, ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులకు పలు సూచనలు చేశారు.పంట మార్పిడి తో రైతులకు ఆదాయ మార్గాలు ఏర్పడతాయని, మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు.బోర్లకింద, బావుల కింద డ్రిప్ తో ఉద్యాన పంటలైన కూరగాయలు, పండ్లు,ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలన్నారు.ప్రతీ రైతు మల్చింగ్ తో లేదా తీగజాతి పందిళ్లతో లేదా అయిల్ పామ్, పండ్ల తోటల్లో అంతర పంటలుగా, ఇంటి ముంగిట్లో రోజువారీ అవసరలా నిమిత్తం అన్నీ రకాల కూరగాయలను లేదా ఆకుకూరలను సాగు చేసుకోవాలన్నారు.కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని బి. రాము అన్నారు.ఎఈఓ వినయ్ కుమార్ కూరగాయలు సాగు చేసే రైతులు జంగిలి రాములు,కొయ్యడా కుమార్ కొయ్యడా ఆనంద్,తాడేంగుల లింగయ్య ఇంకా కూరగాయ రైతులు ఉన్నారు.



## బిజెపిలో చేరిన సాన్వి డిఫెన్స్,విద్యాసంస్థల అధినేత ఎర్రం శెట్టి మునీందర్



**సుల్తానాబాద్,అక్టోబర్ 09(జనంసాక్షి) :** మండలంలోని మియాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ శాన్వి డిఫెన్స్, విద్యా సంస్థల అధినేత ఎర్రం శెట్టి మునిందర్ భారతీయ జనతా పార్టీలో చేరారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం మండల బిజెపి అధ్యక్షులు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా, మండలంలోని మియాపూర్ గ్రామానికి చెందిన,(కరీంనగర్ సాన్వి డిఫెన్స్ అకాడమీ అధినేత) ఎర్రం శెట్టిమునిందర్ భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు,ఆకర్షితులై బిజెపిపార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఎర్రం శెట్టిమునీందర్ కు బిజెపిజిల్లా పార్టీ అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎర్రం శెట్టి మునీందర్ మాట్లాడుతూ, బిజెపి పార్టీ సుశిక్షితులైన కార్యకర్తలు, నాయకులు ఉన్నటువంటి పార్టీ అని,నరేంద్ర మోడీ నాయకత్వాన్ని భారతదేశం కోరుకుంటుందని స్పష్టం చేశారు. రానున్న రోజుల లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పార్టీ ప్రతిష్టకు సీనియర్ నాయకుల సహాయ సహకారాలు తీసుకొని, వారినాయకత్వంలో పనిచేస్తానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ఎర్రం శెట్టి మునిందర్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాగా ఎర్రం శెట్టి మునీందర్ బిజెపి పార్టీలో చేరడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ



**సుల్తానాబాద్,9(జనం సాక్షి):** ఈ నెల 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వికాసం మానసిక వికలాంగుల కేంద్రంలో జడ్జి దుర్గం గణేశ్ వికలాంగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ మానసిక వికలాంగులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకొని ఆరోగ్యవంతమైన జీవనశైలిని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ఎజిపి దూడం ఆంజనేయులు, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, న్యాయవాదులు మాదురి ఆంజనేయులు, వొద్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, ఐకేపీ ఎపియం ఆషాధపు కనుకయ్య, సిసిలు శ్రీధర్ స్వామి, అరుణ, లలిత, ధర్మేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బిజెపి జెండా ఎగురవేయాలి

- రాజకీయ నైతిక విలువల్ని నాశనం చేస్తున్న కాంగ్రెస్ మంత్రులు
- సైనికులు లాంటి కార్యకర్తలు ఉన్న పార్టీ బిజెపి
- కార్యకర్తల సమావేశంలో బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ధ్వజం





**సుల్తానాబాద్,అక్టోబర్ 09(జనంసాక్షి) :** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రుల సమన్వయం లేక, రాజకీయ నైతిక విలువల్ని నాశనం చేస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా పరిషత్ చైర్మన్ మొదలుకొని,జడ్పిటిసి ఎంపిటీసీ, సర్పంచ్,ఎంపీపీ, అందిస్థానాలు బిజెపి పార్టీ కైవసం చేసుకునేందుకు పార్టీ కార్యకర్తలు నాయకులు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకుని బిజెపి జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి సూచించారు.గురువారం మండల కేందలో లోని ఎస్ ఆర్ గార్డెన్ లో, గురువారం బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సుల్తానాబాద్ మండల రూరల్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో పలువురు బిజెపి పార్టీ శ్రేణులు పాల్గొనగా, ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ, 9 సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో రాష్ట్రంలో ఒరిగింది ఏమి లేదని ప్రజలు విసిగి వేసారిన అనంతరం మార్పు కోరి అరిచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ కు అవకాశం కల్పిస్తే, రెండు సంవత్సరాల కాలంలోనే పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో అవగాహన లేని మంత్రులు ఒకరిని ఒకరు దూషించుకుంటున్నారే తప్ప రాష్ట్రంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు పరిచింది లేదని హామీలను అటకెక్కించారన్నారు. ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి నీ ఆదరించేందుకు ప్రజలుసిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కార్యకర్తలందరూ వార్డు మెంబర్ నుండి మొదలుకొని అన్ని పదవులకు, అధైర్య పడకుండా పోటీలో నిలబడి బిజెపి జెండాను ఎగురవేయాలని సూచించారు. కేంద్రం ఇస్తున్న పథకాలను రాష్ట్రం తామే ఇస్తున్నామని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. వీధి దీపాల నుండి మొదలుకొని సీసీ రోడ్లు డ్రైనేజీలు స్మశాన వాటికలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలు,అందించిన ఘనత బిజెపి దే న ని రేషన్ బియ్యాన్ని సైతం ఉచితంగా రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యకర్తలు సైనికుల పనిచేసి ప్రతి గడపగడపకు బిజెపి ప్రచారాన్ని తీసుకువెళ్లి, బిజెపి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. భారతదేశం మొత్తం నరేంద్ర మోడీ వైపు చూస్తుందని మోడీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో గుర్తింపు లభిస్తుందని కార్యకర్తల గెలుపు కోసం మండల స్థాయి నుండి జిల్లా స్థాయి నాయకుల మందరం కలిసికట్టుగా ఊటీ లో ఉన్నబిజెపి కార్యకర్తల నాయకుల విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి జిల్లా బిజెపి అధ్యక్షులు మీస అర్జున్ రావు, సీనియర్ నాయకులు గొట్టిముక్కల సురేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు,సౌదరి మహేందర్ యాదవ్, చాతరాజు రమేష్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కామణి రాజేంద్రప్రసాద్, వేగోళం శ్రీనివాస్ గౌడ్, వేల్పుల రాజన్న పటేల్, కొమ్ము చిన్న తిరుపతి యాదవ్, గుంటి కుమార్, గుర్ల వెంకటేష్, శేఖర్ మాస్టర్,లతోపాటు పెద్ద సంఖ్యలో బిజెపి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు నాయకులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని మియాపూర్ గ్రామానికి చెందిన (శాన్వి విద్యాసంస్థల అధినేత) ఎర్రం శెట్టి మునిందర్ నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాల అమలుకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరగా, జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన ఎర్రం శెట్టి మునిందర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం సాధిస్తుందని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.

# బీసీలను మరోసారి మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ

**నామమాత్రపు చర్యలు చేసి జీవోల పేరుతో నానా యాగి చేసింది కాంగ్రెస్ పార్టీ..**

**కాంగ్రెస్ పార్టీకి 42 శాతం రిజర్వేషన్ మీద చిత్తశుద్ధి లేదు..**

**తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్..**



కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 09 (జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీ లోప భూయిష్టమైన విధానాలతో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి బీసీలకు చట్టబద్ధంగా రావలసిన 42 శాతం రిజర్వేషన్లు రాకుండా కుట్రలు చేస్తుంది. చిన్న పిల్లవాడికి కూడా తెలుసు ఇంద్ర సనాని కేసులో 50 శాతానికి మించి రిజర్వేషన్ ఉండకూడదు అని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఉన్నప్పటికీ అసెంబ్లీలో తీర్మానం చేసిన గవర్నర్ అమోదం పొందితేనే అది చట్టంగా మారుతుంది. ఇవి అన్ని తెలిసి కూడ 42 శాతానికి జీవో ఇస్తున్నట్లుగా ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది గురువారం రోజు న్యాయస్థానం ప్రభుత్వం ఇచ్చిన జీవో మీద స్టే ఇచ్చింది. ఈ ప్రభుత్వానికి మొదటి నుండి కూడ చిత్తశుద్ధి లేదు అనేది కోర్టు నిర్ణయంతో తరలిపోయింది. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోతామని చెప్పినా కాంగ్రెస్ పార్టీ తూతూ మంత్రంగా చర్యలు చేపట్టింది. దీనిపైన కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొొచ్చి ఈ అంశాన్ని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చిన తరువాత చర్యలు తీసుకుంటే బీసీలకు న్యాయంగా చట్టబద్ధంగా రావలసినటువంటి రిజర్వేషన్ వస్తుంది. కానీ ఇలా కాంగ్రెస్ పార్టీ బీసీ ప్రజలను మోసం చేస్తుంది ఎంతో మంది బిసి నాయకులు మొన్న వచ్చిన రిజర్వేషన్ ద్వారా తమకు పోటీ చేసే అవకాశం వచ్చిందని ఇప్పటికే ఆర్థికంగా ఖర్చు పెట్టి నెత్తినోరు కొట్టుకుని పరిస్థితికి కాంగ్రెస్ పార్టీ తెచ్చింది. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి కోర్టు స్టే రాగానే ముఖ్యమంత్రి వర్గం సంబరాలు చేసుకుంటున్నారు అంటేనే రేవంత్ రెడ్డి కుట్ర తెలిసిపోతుంది. ఇప్పటికైనా బిసి మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపిలు ఎమ్మెల్సీలు కుట్రలను పసిగట్టి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఈ బీసీ రిజర్వేషన్ అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి కేంద్ర ప్రభుత్వం ద్వారా రాజ్యాంగ సవరణ జరిగితేనే తమిళనాడు తరహాలో తెలంగాణలో కూడ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చే విధంగా కృషి చేయాలి. ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలను, ప్రతిపక్షాలను, ప్రజా సంఘాలను, బీసీ సంఘాలను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొొస్తేనే బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత వస్తాది తప్ప కాంగ్రెస్ పార్టీ ఎన్ని కపడ నాటకాలు ఆడిన ఇప్పటిలాగే కోర్టుల ముందు వీగిపోక తప్పదు.న్యాయ స్థానాలు కూడ మెజార్టీ ప్రజల వైపు ఆలోచన చేయాలి కానీ మొదటి నుండి బీసీల రిజర్వేషన్ అమలు కాకుండా న్యాయస్థానాలు బిసి వ్యతిరేకంగా తీర్పులు ఇస్తా ఉన్నాయని ఈ దేశంలో అత్యధిక జనాభా బీసీలు ఉన్నారు. బీసీలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వాలు, కోర్టులు చర్యలు తీసుకోవాలని అప్పుడే రాజ్యాంగం మీద, కోర్ట్ మీద ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

**బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళి కృష్ణ**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 09 (జనంసాక్షి):** రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళీకృష్ణ మండిపడ్డారు. గురువారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ కి ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యే అవకాశం ఉందని, ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉండడంతో రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడు తుందన్నారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో కాంగ్రెస్ సర్కార్ పనిచేయడం లేదని, కేవలం కోర్టుల్లో హడావిడి చేస్తూ, అసలు అంశాన్ని పక్క దోవ పట్టించే రాజకీయాలను కాంగ్రెస్ చేస్తుందని ఆయన ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్ పార్టీ ముందు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల గందరగోళంపై కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ విషయంలో ప్రజల్ని నమ్మించి మోసం చేసేందుకే కోర్టుల వద్ద మంత్రులు హడావిడి చేస్తున్నారని, నిన్న హైకోర్టు వద్ద మంత్రుల హడావుడి సినిమా హైడ్రామను తలపించిందనీ ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ను నిర్వహించాలనే ఆలోచన కాంగ్రెస్కు లేదని , పార్టీ పరంగా ఎన్నికల ప్రక్రియను ఇంతవరకు ప్రారంభించనిచని విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జులు నాయకులకే ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్నాయన్నారు. ఎన్నికలు జరగవని వారి పార్టీ క్యాడర్ కు కాంగ్రెస్ నాయకులే చెప్తున్నారని, కోర్టులో కేసులు వేయించింది కాంగ్రెస్ పార్టీ, ఫీజులు చెల్లించింది కాంగ్రెస్ నాయకులే నని ఆయన ఆరోపించారు.

# ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా స్థాయి క్రీడలలో గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థికి షార్ట్ పుట్ లో బంగారు పతకాలు

**పెద్దపల్లి,అక్టోబర్ 09(జనంసాక్షి) :** పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ)జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థి అనుముల జశ్వంత్ షార్ట్ పుట్ లో బంగారు పతకం సాధించాడు. ఈనెల 13 వ తేదీన కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొంటాడు. జశ్వంత్ ఎస్ జి ఎఫ్ ఐ మండల, జోనల్, మరియు జిల్లాస్థాయి లో బంగారు పతకాలు సాధించినందుకు గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అభినందించారు.విద్యార్థుల్లో క్రీడల పట్ల ఉన్న అభిరుచి, ఆసక్తిని తెలుసుకొని ప్రోత్సహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రజిని దేవి ప్రిన్సిపాల్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.






# కాన్షీరామ్ పోరాటాలు చిరస్మరణీయం

**ఘనంగా మాన్యశ్రీ కాన్షీరామ్ 19వ వర్ధంతి**

**పెద్దపల్లి,అక్టోబర్ 09(జనంసాక్షి) :**
మాన్యశ్రీ కాన్షీరామ్ 19వ వర్ధంతి వేడుకలను పెద్దపల్లిలో మాదిగ శక్తి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గల కాన్షీరామ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సురేందర్ సన్నీ,కల్లెపల్లి రవి మాట్లాడుతూ కాన్షీరామ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని,ఆయన పోరాటాలు చిరస్మరణీయమని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వారసత్వాన్ని అందిపుచ్చుకుని,పీడిత జనులను పాలకులుగా చూడాలన్న అంబేద్కర్ కలను నిజం చేసిన మహాయోధుడు కాన్షీరామ్ అని పేర్కొన్నారు.రామదాసియా చమార్ కులంలో పుట్టి సైంటిస్ట్గా ఎదిగి,బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేసిన అసమాన వ్యక్తి కాన్షీరామ్ అని ప్రశంసించారు. అనంతరం సహజ కవి,సామాజిక రచయిత డాక్టర్ మంద భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతిని,వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అలువాల రాజేందర్,రజక సంఘ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి,బహుజన నాయకులు గద్దెల వినయ్ కుమార్,రాజన్న, సాతూరి అనిల్,కల్లెపల్లి అశోక్,కల్లేపల్లి కిషోర్,కల్లెపల్లి నెహ్రూ,వినోద్,పొలం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

**-కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష**

**-ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిటిసి, జడ్పిటిసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలన**

**యైటీంక్లయిన్ కాలని (పాలకుర్తి) అక్టోబర్ 09 (జనంసాక్షి) :**
సజావుగా నామినేషన్ల ప్రక్రియ జరిగే విధంగా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పాలకుర్తి జడ్పిటిసి, పాలకుర్తి, తక్కలపల్లి, బసంత్ నగర్, ఎంపిటిసి స్థానాలకు పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, ప్రీ సర్టిఫికేషన్ డెస్క్, నామినేషన్ ఫారం మంజూరు డెస్క్, కంప్యూటర్ డెస్క్ పరిశీలించిన కలెక్టర్ అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా కృషి చేయాలన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయ 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ర్యాలీలు అనుమతించరాదని, రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ స్వీకరణ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జగన్మోహన్ రెడ్డి (జడ్పీటీసీ ఆర్ఓ), తహసిల్దార్ సునీత, ఎంపీడీఓ రామ్మోహన్, ఎంపీవో సుదర్శన్, మండల ప్రత్యేక అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏ టి సి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం లో ఉన్నటువంటి అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్-ఏటీసీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు. ఏటీసీ లో ఉన్నటువంటి అధునాతనమైన మిషన్స్ యొక్క పనితీరు గురించి తెలుసుకోవడం జరిగింది.తదనంతరం విద్యార్థులతో ట్రైనింగ్ ఎలా జరుగుతుందనే విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అధునాతనమైన నైపుణ్యాలను ప్రతి ఒక్క విద్యార్థి అందిపుచ్చుకొని భవిష్యత్తులో అత్యున్నతమైన స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తాడ్వాయి ఐటిఐ ఏటీసీ ప్రిన్సిపల్ జి కనకయ్య, ఏటీసీ ఇన్చార్జి రమేష్, సిబ్బంది వెంకటరమణ, అరవింద్, మరియు తదితరులు పాల్గొన్నారు.



## జీడీకే.ఓసీపీ-5ను సందర్శించిన జీఎం (సీపీ అండ్ పీ)..

**గోదావరిఖని, జనంసాక్షి :**
జీఎం (సిపి అండ్ పి) ఏ.మనోహర్ జీడీకే ఓసీపీ-5 గని సందర్శించి ఉత్పత్తి..ఉత్పదకత వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఓపెన్‌కాస్ట్ గనిలో జరుగుతున్న పనులను పరిశీలన చేసారు.బొగ్గు తీసే క్రమంలో రక్షణకు అధిక ప్రాధాన్యత ఇచ్చి నాణ్యతతో కూడిన బొగ్గును ఉత్పత్తి చేయాలనీ తెలిపారు. బొగ్గు నాణ్యతను పెంపొందించుకోవడానికి కావలసిన సూచనలు చేశారు.ఆయన వెంట ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్, ఏరియా ఇంజినీర్ రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.రమేష్, గని మేనేజర్ అనిల్‌గబాలే, ప్రాజెక్ట్ ఇంజనీర్ పి.రమేష్, రక్షణాధికారి పోనుగోటి శ్రీనివాస్, సీనియర్ సర్వే ఆఫీసర్ దీటి చంద్రమౌళి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఠాగూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ లక్ష్మీనగర్ చౌరస్తా పోచమ్మ ఆలయ పరిసర ప్రాంతాల్లో గురువారం పర్యటించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనులు, రోడ్ వెడల్పు పనులు పరిశీలించి అధికారులతో సమీక్షించారు.పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే స్థానిక ప్రజలు, చిరువ్యాపారులతో మమేకమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. రామగుండం పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్నదని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ 'రామగుండం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని మౌలిక వసతుల అభివృద్ధి పనులు దశలవారీగా కొనసాగుతున్నాయన్నారు.పట్టణ సమగ్ర అభివృద్ధి మా లక్ష్యమని తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.



# గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఐదో మహాసభను విజయవంతం చేయండి..

**పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు సిఐటియు నిరంతరం పోరాడుతుంది..**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్..**



**జమ్మికుంట, అక్టోబర్ 9 (జనంసాక్షి):**
అక్టోబర్ 12 న హుజూరాబాదులో జరిగే గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఐదో మహాసభను జయప్రదం చేయాలని జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో కరపత్రంఆవిష్కరించారు.ఈ సందర్భంగా కొప్పుల శంకర్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పోరాడుతున్నటువంటి సందర్భంలో ఇప్పటికీ కొన్ని హక్కులు సాధించుకున్నప్పటికీ ఇంకా కార్మికులకు ఉద్యోగ భద్రత కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం, మల్టీపర్పస్ విధానం రద్దు,గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికులకు నేరుగా ప్రభుత్వం వేతనాలు చెల్లించాలని, కార్మికులందరినీ రెండో పిఆర్సి పరిధిలోకి తీసుకువచ్చి 60 నెంబర్ జీవో అమలు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు రవీందర్ రావు ,నాయకులు పెరుగు అశోక్, మేకమల్ల రాము, తిరుపతి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం



**శంకరపట్నం అక్టోబర్ 9 (జనంసాక్షి):**
శంకరపట్నం మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆఫీసులో ఏఐఎస్ఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కనకం సాగర్ సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకట రెడ్డి హజారైమాట్లాడుతూ..కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద బడుగు బలహీన వర్గాలను విస్మరించారని, బిజెపి అధికారంలోకి వచ్చి ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు కార్పోరేట్ శక్తులైన ఆదాని, అంబానీ రిలయన్స్, సంస్థలతో పాటు ఇతర కార్పొరేటు సంస్థలకు వేల కోట్ల రూపాయల రాయితీని ప్రకటిస్తూ ప్రజాధనాన్ని కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. పేద బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా సమస్యలపై ప్రభుత్వాలపై పోరాటం చేసి ప్రజలకు అండగా నిలుస్తుందని చాడ వెంకటరెడ్డి పెర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన సందర్భంగా శంకరపట్నం మండలంలో జడ్పిటిసి ఎంపిటిసి స్థానలకి పార్టి నుంచి పోటీ చేసే అభ్యర్థులపై సుదీర్ఘ చర్చ నిర్వహించారు.ఈ కార్యక్రమములో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న, హుజురాబాద్ సైదాపూర్ వీణవంక జమ్మికుంట ఇల్లంతకుంట సిపిఐ మండల కార్యదర్శులు గోవిందుల రవి, లంకదారి కళ్యాణ్, గజ్జి ఐలయ్య, రామ్ గోపాల్ రత్నాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారావు వెంకటేష్ ఏఐఎస్ఎఫ్ ఆఫీస్ బేరర్ రాము మండల ముఖ్య కార్యకర్తలు పాల్గోన్నారు.



## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

**పిట్లం అక్టోబర్ 09,(జనం సాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతా రావు అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలువురు అడ్వకేట్ రామ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు వారిని కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఎస్సీ వాడాలో ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, పథకాలకు ఆకర్షితులై, డాక్టర్ సాయిలు, బక్క రమేష్, వడ్డేపల్లి రమేష్, బక్క గంగారం, రవి కుమార్, రాజు, దేవయ్య, కృష్ణ, కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలరాజ్, లక్ష్మణ్, బాలు, నగేష్ తదితరులు పాల్గొన్నారు

## మద్యం షాపులకు 71 దరఖాస్తుల స్వీకరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (జనంసాక్షి)**
గురువారం వరకు మద్యం షాప్ ల దారాఖాస్తుల ప్రక్రియ 2025-2027 సంవత్సరానికి మద్యం దుకాణాలకు మొత్తం 71 దరఖాస్తులు రావడం జరిగింది.కామారెడ్డి స్టేషన్ ఫరిది లో మొత్తం 15వైన్ షాప్లకు గాను 18 దరఖాస్తులు వచ్చాయి.దోమకొండ స్టేషన్ పరిధిలో మొత్తం 8 వైన్ షాప్లకు 10 దరఖాస్తులు వచ్చాయి.ఎల్లారెడ్డి స్టేషన్ పరిధిలో మొత్తం 07 వైన్ షాప్లకు 04 దరఖాస్తులు వచ్చాయి.బాన్సువాడ స్టేషన్ పరిధిలో మొత్తం 09 వైన్ షాపుకు గాను 16 దరఖాస్తులు వచ్చాయి.బిచ్ కుంద స్టేషన్ పరిధిలో మొత్తం 10వైన్ షాప్లకు గాను 23 దరఖాస్తులు వచ్చాయి.గురువారం వరకు కామారెడ్డి జిల్లాలో 49 వైన్ షాప్ లకు 71 దరఖాస్తులు వచ్చాయి.ఈ రెండవ శనివారం అనగా 2025 అక్టోబర్ 11 నాడు కూడా యధావిధిగా దరఖాస్తులు తీసుకొన బడుతాయి . మరియు ఒకరు ఎన్ని అయినా అప్లికేషన్స్ వేసుకొనవచ్చును అలాగే ఎక్కడైనా వేసుకొనవచును . ప్రభుత్వ ఆదాయానికి గండి పడేలాగా ఎవరైనా ప్రయత్నాలు చేస్తూ సిండికేట్ లు గా ఏర్పడి తే కఠిన చర్యలు తీసుకొన బడుతాయి .ఇటువంటి వారి పై ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం గట్టి నిఘాలు ఏర్పాటు చేసాయని ఎక్సైజ్ సూపర్డెంట్ రావు హనుమంతరావు తెలిపారు.

## 2014 కటౌట్ డేట్ తొలగించి బీడీ కార్మికులందరికీ కొత్త బీడీ పెన్షన్లు 4016బిమంజూరు చేయాలి

**సిపిఎం**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (జనం సాక్షి)**
ఆర్లెడీ బీడీ పింఛన్లు రూ: 2016 వస్తున్న కార్మికులకు అందరికీ ప్రభుత్వ హామీ ప్రకారం రూ :4016 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.చంద్రశేఖర్ అన్నారు.ప్యాకింగ్ స్టాఫ్ చాటన్ టేకేదారులకు కూడా అర్హులైన వాళ్లందరికీ బీడీ పెన్షన్లు ఇవ్వాలి సీతక్క ఈనెల 11న ఉమ్మడి జిల్లా పర్యటన సందర్భంలో ఖచ్చితమైన ప్రకటన చేయాలి బీడీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్ గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కందుకూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ బీడీ కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి జీవనభృతి 2016 ను 2014 సంవత్సరం వరకు కట్ ఆఫ్ తేదీని ఉపసంహరించుకొని బీడీ కార్మికులందరికీ ఇవ్వాలని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ ప్రచారంలో ఇచ్చినటువంటి హామీని 4016 జీవనభృతిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 11వ తేదీన మంత్రి సీతక్క ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలో పర్యటనలో భాగంగా ఈ 4016 జీవనభృతిని తక్షణమే అమలు చేస్తామని హామీ ఇవ్వాలని కోరుచున్నాము లేనిచో తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులను ఏకం చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళనలను నిరసనలు ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కర్రోల సత్యం జిల్లా కమిటీ సభ్యులు కన్న ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

## స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్




**జగిత్యాల బ్యూరో మల్లాపూర్ అక్టోబర్09 ( జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలకు నేటినుండి జగిత్యాల జిల్లాలో నామినేషన్ జిల్లా ప్రక్రియ ప్రారంభం కాగా మొదటి విడతగా 10 జెడ్పిటిసి, 108 ఎంపీటీసీ స్థానాలకు ఎలక్షన్లు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని 10 జడ్పిటిసి స్థానాలకు, 108 ఎంపిటిసి స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ ఈరోజు కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న తీరును కోరుట్ల మెట్పల్లి ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య ప్రసాద్ తో మాట్లాడుతూజిల్లాలో 10 జడ్పిటిసి, 108 ఎంపీటీసీ స్థానాలకు మొదటి విడత ఎన్నికలు నిర్వహించేందుకు ఈ రోజు నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. చివరి రోజు ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్లు వేసే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. చివరి వరకు వేచి చూడకుండా ముందుగానే నామినేషన్లు వేసుకోవాలని అభ్యర్థులను కోరారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని అందుకని అభ్యర్థులు ముందుగా జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని అభ్యర్థులకు ఏమైనా సలహాలు, సందేహాలు ఉంటే అక్కడ సంప్రదించాలని సూచించారు. అక్టోబర్ 9వ తేదీ నుండి 11వ తేది వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, మొదటి విడత ఎన్నికలు అక్టోబర్ 23వ తేది న పోలింగ్, నవంబర్ 11 న కౌంటింగ్ ఉంటుందని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజా గౌడ్, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవో లు జీవాకర్ రెడ్డి,శ్రీనివాస్, ఎంపీడీఓ లు ఎమ్మార్వో లు సంబంధిత అధికారులు ఉన్నారు.



## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట

**మేడిపల్లి,అక్టోబర్9(జనంసాక్షి):** మన్నెగూడెం గ్రామంలో ఎ ఇ బండారి అశోక్ మాట్లాడుతూ రైతులకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ మోటార్లకు ఫైబర్ స్టార్టర్ బాక్సులు పెట్టుకోవాలని , మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని వాటి వల్ల విద్యుత్ ఆదా అవుతూ మోటార్ మన్నిక ఎక్కువ కాలం వస్తుందని , ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న మా దృష్టికీ తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది మన్నెగూడెం సబ్ ఇంజనీర్ హరి ప్రసాద్ , లైన్ మెన్ సంపత్, అసిస్టెంట్ లైనమెన్ గణేష్, జలందర్ గ్రామ రైతులు,వినియోగదారులు పాల్గొన్నారు.

## హెల్త్ కార్డు అందజేత



**మెట్ పల్లి, అక్టోబర్ 09(జనం సాక్షి)** కోరుట్లలోని 6 వార్డు ఎకిన్ పూర్ చెందిన సీనియర్ జర్నలిస్టు గోరు మంతుల నారాయణకు మెట్ పల్లి లోని కార్పొరేటర్ స్థాయి ఆసుపత్రిలో బిల్లులో రాయితీ కలిగిన కలిగిన హెల్త్ కార్డును గురువారంటీయూడబ్ల్యూజే( ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ ల ఆధ్వర్యంలో అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణకు గత నెలలో ఆర్థిక సాయం అందించినట్లు ఇప్పుడు ఆయనకు పట్టణంలోని ఓ కార్పొరేట్ స్థాయి ఆసుపత్రికి చెందిన బిల్లులో రాయితీగల హెల్త్ కార్డును అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మహమ్మద్ అఫ్రోజ్, సహాయ కార్యదర్శి పింజారి శివ, ఈసీ మెంబర్ కుర్ర రాజేందర్ లు తదితరులున్నారు.

## అవినీతి బయటపెట్టిన యువకుడిపై బెదిరింపులు

### సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు జీడిపల్లి దీపికా, నర్సింహా రెడ్డి పై ఎఫ్ఐఆర్ నమోదు

**కామారెడ్డి జిల్లా అక్టోబర్ 9 (జనం సాక్షి)** అక్రమాలను, మోసాలను బహిర్గతం చేసిన యువకుడు మధుసూదన్ రెడ్డి ప్రాణహానీ బెదిరింపులను ఎదుర్కొంటున్నాడు. అమెరికాలో ఉన్నత విద్యకు అవకాశం కోల్పోయినా, న్యాయం కోసం వెనుకడుగు వేయని సామాజిక కార్యకర్తగా గుర్తింపు పొందిన మధుసూదన్ రెడ్డి పై వచ్చిన హత్యా బెదిరింపుల నేపథ్యంలో సైబరాబాద్ పోలీసులు దర్యాప్తు ప్రారంభం వివరాల్లోకి వెళితే, జీడిపల్లి దీపికా తప్పుడు ఇ డబ్ల్యూ ఎస్ సర్టిఫికేట్ ఉపయోగించి ఎంబీబీఎస్ సీటు పొందిన అంశాన్ని మధుసూదన్ రెడ్డి బహిర్గతం చేశారు. దీని ఫలితంగా, ఎఫ్ ఐ ఆర్ నం. 383/2025, దీపికా తండ్రి జీడిపల్లి నర్సింహా రెడ్డి పై కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఫైర్ నమోదు అయిన తర్వాత, మధుసూదన్ రెడ్డి పై పలు సార్లు బెదిరింపులు, వేధింపులు జరిగినట్లు తెలిపారు.తాజాగా, దీపికా కుటుంబ సభ్యులు మరియు అనుచరుల నుండి వచ్చే హత్యా బెదిరింపుల నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పూర్తి దర్యాప్తు ప్రారంభించింది. ప్రస్తుతం ఈ పరిణామం కామారెడ్డి జిల్లా రాజకీయాల్లో కలకలం రేపుతోంది.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 09 (జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ నిజామాబాద్ జిల్లాలో తొలి విడత ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిజామాబాద్, బోధన్ రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 18 మండలాలైన బోధన్, చందూర్, కోటగిరి, మోస్రా, పోతంగల్, రెంజల్, రుద్రూర్, సాలూర, వర్ని, ఎడపల్లి, ధర్పల్లి, డిచ్పల్లి, ఇందల్వాయి, మాక్లూర్, మోపాల్, నవీపేట్, నిజామాబాద్, సిరికొండ జెడ్పీటీసీ స్థానాలతో పాటు, పై మండలాల పరిధిలోని 177 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో మోస్రా, చందూర్, రుద్రూర్ మండల కేంద్రాలలోని ఎం.పీ.డీ.ఓ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారా అని పరిశీలించారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని ఆర్.ఓలకు సూచించారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసర మైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, స్థానిక అధికారులు ఉన్నారు.

## అఖండ హరినామ సంకీర్తనలో హనుమాన్ సాయి భజన మండలి సభ్యులు

**చొప్పదండి ,అక్టోబర్ 9 (జనంసాక్షి):** ప్రసిద్ధ తిరుమల తిరుపతి దేవస్థానంలో జరుగుతున్న అఖండ హరినామ సంకీర్తనలు చొప్పదండి హనుమాన్ సాయి భజన మండలి సభ్యులు హరినామ సంకీర్తనలో పాల్గొన్నారు. అఖండ హరినామ సంకీర్తన లో బాగంగా టీటీడీ ఆహ్వానమేరకు గురువారం ఉదయం 9.00గ.ల.నుండి మధ్యాహ్నం 12.00 గ.ల.వరకు తిరిగి రాత్రి 9.00 గ.ల. వరకు హరినామ సంకీర్తన వేదికలో హనుమాన్ సాయి భజనమండలి బృందం సంకీర్తనలు ఆలపించారు. ఇట్టి కార్యక్రమాన్ని భక్తులు అదిఖ సంఖ్యలో వీక్షించారు. చొప్పదండి చొప్పదండి భజనమండలి వారు అద్భుతంగా పాడారని ,చాలా సంతోషంగా అనిపించిదని కొనియాడారు. సంకీర్తనలో పిట్టల రఘు, దండె లింగన్న, గాజుల రాజ్ కుమార్, చీకట్ల లచ్చయ్య, దూస రాము, పూదరి లస్మయ్య, నారాయణ, మంచికట్ల విఠల్ , గుర్రం చంద్రారెడ్డి, కొక్కుల వెంకన్న, చిలుకనూరి లక్ష్మిరాజం, తదితరులు పాల్గొన్నారు.

